ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com


సంపుటి-1 | సంచిక - 146 | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 | పేజీలు -8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati




## ప్రభుత్వ ఉద్యోగులు విధుల నిర్వహణలో బాధ్యత, పారదర్శకత పాటించాలి

- ఉద్యోగుల పనితీరు ఆధారంగా గుర్తింపు విధానం..
- ప్రతి నెలా ఉత్తమ సేవలకు అభినందన లేఖలు..
- పనితీరు తగ్గిన వారికి ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాలు..
- ప్రజల మెప్పు పొందిన వారికే ప్రాధాన్యం..
- శాఖల వారీగా సమీక్షలు నిర్వహించాలి..
- పోటీతత్వం ద్వారా సేవల మెరుగుదల ..
- క్షేత్ర స్థాయి పనితీరుకు ప్రత్యేక గుర్తింపు..
- ప్రభుత్వ సేవలను సులభతరం చేయడమే ప్రధాన ఉద్దేశ్యం..
- ముఖ్యమంత్రి చంద్రబాబు..





**అమరావతి (తెలుగోడు),ఫిబ్రవరి 23 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ప్రభుత్వ శాఖల్లో పనితీరుతో సంబంధం లేకుండా కొనసాగుతున్న ఉద్యోగ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులతో కీలక సమీక్ష నిర్వహించి పలు మార్గదర్శకాలను జారీ చేశారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా అందేలా ప్రతి శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనితీరు ఆధారంగా ఉద్యోగులను మదింపు చేసే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఇప్పటివరకు సాధారణంగా వార్షిక గోప్య నివేదికల పరిమితిలోనే ఉన్న పనితీరు అంచనాలను మరింత క్రియాశీలంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి నెలా శాఖల వారీగా పనితీరు సమీక్షలు నిర్వహించి, లక్ష్య సాధనలో ముందున్న ఉద్యోగులను గుర్తించాలని సీఎం పేర్కొన్నారు. ప్రజల నుంచి మంచి అభిప్రాయాలు పొందిన, క్షేత్ర స్థాయిలో చురుకుగా పని చేసిన ఉద్యోగులకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని తెలిపారు.బాగా పని చేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెలా అభినందన లేఖలు పంపించాలనీ, ఆ లేఖలను వారి వ్యక్తిగత సేవా రికార్డుల్లో నమోదు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్ పదోన్నతులు, బాధ్యతల కేటాయింపులో ఈ గుర్తింపులు పరిగణనలోకి తీసుకోవచ్చని అధికార వర్గాలు తెలిపాయి. దీనివల్ల ఉత్తమ సేవలు అందించే ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుందని భావిస్తున్నారు.పనితీరు బలహీనంగా ఉన్న ఉద్యోగులను కేవలం 2లో

## దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దారికి వచ్చిన ప్రభుత్వం...
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి...
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల ..



**న్యూఢిల్లీ(తెలుగోడు),ఫిబ్రవరి 23 :**

దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్లు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం (మిగతా 2లో)

## ఉగాదికల్లా జాబ్ క్యాలెండర్

### డిఎస్సీ కూడా అందులోనే చేరుస్తాం...

### ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి లోకేశ్ సమాధానం



**అమరావతి (తెలుగోడు),ఫిబ్రవరి 23 :**

రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జాబ్ క్యాలెండర్‌ను ఉగాది పండుగ సందర్భంగా విడుదల చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఈ జాబ్ క్యాలెండర్‌లోనే డీఎస్సీ పోస్టులను కూడా చేర్చనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శాసనసభ సమావేశాల్లో భాగంగా 8వ రోజు ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని (మిగతా 2లో)



## సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంలో చుక్కెదురు

### కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం

**అమరావతి (తెలుగోడు),ఫిబ్రవరి 23 :**

మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకురాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు (మిగతా 2లో)

## పాల కల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్ నలుగురు మృతి



### మరో నలుగురి పరిస్థితి విషమం

### పాలవ్యాపారి గణేష్ అరెస్ట్.. పరీక్షలకు పాల నమూనాలు

**రాజమండ్రి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు. పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో (మిగతా 2లో)

## వికసిత బెంగాల్ బాధ్యత నాది

### బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం

### బెంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ బహిరంగ లేఖ



**న్యూ ఢిల్లీ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని, (మిగతా 2లో)

## కల్తీ పాల ఘటన ప్రభుత్వ వైఫల్యమే

### రాజమండ్రి ఘటనపై మండిపడ్డ మాజీ మంత్రి బొత్స



**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

బొత్స సత్యనారాయణ రాజమండ్రిలో చోటుచేసుకున్న కల్తీ పాల ఘటనలో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం కారణంగా జరిగిన ఘటనేనని మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ ధ్వజమెత్తారు. ప్రభుత్వ మానిటరింగ్ సరిగా లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణ ఘటన చోటుచేసుకుందని విమర్శించారు. శాసనమండలి సమావేశాల్లో భాగంగా సోమవారం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అవినీతి పెచ్చుమీరిపోవడమే ఈ కల్తీ ఘటనకు ప్రధాన కారణమని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలుగానే ఈ ఘటనను భావిస్తున్నామని పేర్కొన్నారు. పాలను కల్తీ చేసిన వారిపై మాత్రమే కాకుండా సంబంధిత అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన కోరారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరోసారి స్పష్టం చేశారు. బీఏసీలో మూడు కీలక అంశాలను ప్రస్తావించామని, అందులో రైతులకు గిట్టుబాటు ధర కల్పన కూడా ఒకటని తెలిపారు. రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమల లడ్డూ అంశంపై కూడా సభలో సమగ్ర చర్చ జరగాలని కోరామని తెలిపారు. అలాగే కారు చౌకగా భూముల కేటాయింపుల అంశంపై కూడా చర్చకు పట్టుబట్టామని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా జరిగే చర్యలను తాము ఎప్పటికీ సహించబోమని అన్నారు.

## మొదలైన ఇంటర్ పరీక్షలు



### పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

### గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ స్జబెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ స్జబెక్టులకు, రెండో సంవత్సరం అన్ని స్జబెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు. విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా (మిగతా 2లో)

## ఇండియా కూటమి నేతగా రాహుల్ తప్పుకోవాలి

### నాయకత్వాన్ని ప్రాంతీయ పార్టీలకు అప్పగించాలి..

### కాంగ్రెస్ నేత మణి శంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు



**కోల్‌కత్తా (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

కాంగ్రెస్ వెటరన్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి సొంత పార్టీపై విమర్శల దాడి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించారు. 'ఇండియా' కూటమి సారథ్య బాధ్యతల నుంచి రాహుల్‌గాంధీ తప్పుకోవాలని, ఆ బాధ్యతలను ప్రాంతీయ పార్టీల నేతలకు అప్పగించాలని కోల్‌కతాలో మీడియాతో మాట్లాడుతూ ఆయన సూచించారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, (మిగతా 2లో)

## సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాభిక్ష



### ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న హోంమంత్రి

### జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లుపై అనిత

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**

జైలులోని ఖైదీలకు క్షమాభిక్ష విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. జైళ్లు, సంస్కరణల చట్టం సవరణపై బిల్లును అసెంబ్లీలో హోంమంత్రి అనిత ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. ఖైదీల సంస్కరణల కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్టం మేరకు ఇక్కడ కూడా సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. ఖైదీలు జైలులో ఉండి చదువుకునేలా అవకాశాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఖైదీల్లో పరివర్తన తీసుకురావటం కోసం చట్టంలో మార్పులు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా ఖైదీల పిల్లల కోసం జైలులో ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా కేటగిరీలుగా విభజిస్తామని పేర్కొన్నారు. ఖైదీలు మారేందుకు, మానసిక పరివర్తన తెచ్చేలా ఓపెన్ ఎయిర్ జైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖైదీలు.. వ్యవసాయంతో పాటు ఇతర వృత్తులు నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. ఇక ఈ బిల్లుపై చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జైళ్ల శాఖ ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ చట్టంలో ప్రస్తావన లేదన్నారు. జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగినా సౌకర్యాలు మాత్రం పెరగటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జైళ్ల శాఖలో 30 శాతం సిబ్బంది పోస్టులు ఖాళీగానే ఉన్నాయని వివరించారు. జైళ్లలో మహిళా సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని గుర్తు చేశారు. అండర్ ట్రయల్ ఖైదీలు న్యాయ సహాయం లేకపోవడంతో జైళ్లలోనే ఉండిపోతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారి (మిగతా 2లో)

# వికసిత్ బెంగాల్ బాధ్యత నాది

(మొదటి పేజి (తరువాయి)

భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ధి చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ తప్పుకోవాలి



(మొదటి పేజి (తరువాయి)

ఎంకే స్టాలిన్, తేజస్వి యాదవ్ వంటి సమర్థులైన నేతలు రాహుల్ గాంధీ నుంచి పగ్గాలు చేపట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల పలు ఎన్నికల్లో వైఫల్యాలను చవిచూడడాన్ని అయ్యర్ ప్రస్తావిస్తూ, మమతా బెనర్జీని దూరం చేసుకోవడం వల్లే కాంగ్రెస్ బలహీనపడిందని అభిప్రాయపడ్డారు. మమతా బెనర్జీ లేకుంటే 'ఇండియా' కూటమి ఉనికికే ప్రమాదమని అన్నారు. కూటమి బాధ్యతలను తన చేతిలో పెట్టుకోకుండా ప్రాంతీయ పార్టీల నేతలైన స్టాలిన్, మమతా దీదీ, అఖిలేష్, తేజస్వి, ఇంకెవరికైనా రాహుల్ గాంధీ అప్పగిస్తారని ఆశిస్తున్నానని, వారయితే ఎక్కువ సమయం కేటాయించగలరని అయ్యర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై మణిశంకర్ అయ్యర్ నిశిత విమర్శలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పాల్గొన్న ఒక కార్యక్రమానికి అయ్యర్ హాజరయ్యారు. పినరయి విజయన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. త్వరలో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పినరయి విజయన్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో నెట్టింది. మణిశంకర్ అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదని, ఆయన వ్యాఖ్యలు, వ్యాసాలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమని పేర్కొంది. కాగా, 'ఇండియా' కూటమి నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ అయ్యర్ చేసిన తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ వెంటనే స్పందించింది. రాహుల్ గాంధీ మాత్రమే ఇండియా కూటమిని సమర్థవంతంగా ముందుకు నడిపించగలరని, బీజేపీని ఎదుర్కొనగలిగే సత్తా రాహుల్‌కే ఉందని ఆ పార్టీ నేత ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యానించారు. బెంగాల్ కాంగ్రెస్ నేతలు సైతం అయ్యర్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ పార్టీకి చాలాకాలంగా మణిశంకర్ అయ్యర్ దూరంగా ఉన్నారని, బెంగాల్ నుంచి ఐదు రాజ్యసభ సీట్లు ఖాళీగా ఉండటమే మణిశంకర్ అయ్యర్ తాజా వ్యాఖ్యలకు కారణం కావచ్చుని బెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ అన్నారు.

# హెరిటేజ్‌పై బొత్స అసత్య ప్రచారం

## ఇందాపూర్ డెయిరీతో ఏం సంబంధం.. నారా లోకేష్

అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :

రాష్ట్ర మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెరిటేజ్‌పై ఫేక్ ప్రచారం చేశారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందపూరు డెయిరీకి హెరిటేజ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ధి పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు. శాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బ్జడెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం

# లోకేష్, చంద్రబాబుల ఆదేశాలతోనే దాడి

## తన ఇంటిపై దాడికి పన్నాగం వారిదేనన్న అంబటి రాంబాబు

గుంటూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :

తన ఇంటిపై జరిగిన దాడికి చంద్రబాబు, లోకేష్ ఆదేశాలే కారణమని మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి పునరుద్ఘాటించారు . సాయంత్రం ఐదునుంచి రాత్రి పన్నెండు గంటలవరకూ తన ఇంటిపై దాడి జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదని, ఇది చంద్రబాబు, లోకేష్‌ల కుట్ర కాదా? అని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడిన అంబటి.. ' రాజమండ్రి జైలు నుంచి విడుదలైనప్పటినుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వచ్చి సంఘీభావం ప్రకటించారు. వారందరికీ నా ధన్యవాదాలు. నేను జైలులో ఉన్నప్పుడు మా అధినేత జగన్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. 18 రోజులు జైలులో ఉండి బయటకు వచ్చిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి వాస్తవాలు వివరించే ప్రయత్నం చేశాను. నన్ను అరెస్టు చేసి తీసుకెళ్ళిన తర్వాత నా ఆఫీసు, ఇల్లు తగలబెట్టాలని నిర్ణయించుకున్నారు. మా ఇంట్లోనుంచి నా భార్య, కూతుర్లు వెనుకనుంచి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఇందుకు సీఎం చంద్రబాబే బాధ్యుడు. ఏడు గంటలు పోలీసులు నిర్వీర్యంగా ఉండడానికి చంద్రబాబు, లోకేష్ ఆదేశాలే కారణం. మీరు కాదని చెప్పండి.. ఆవేశంలో దాడులు చెయ్యడం చూశాం. కానీ సాయంత్రం ఐదునుంచి రాత్రి పన్నెండు గంటలవరకూ పోలీసులు పట్టించుకోలేదు. ఇది మీ కుట్ర కాదా చంద్రబాబు.మాజీ మంత్రి ఇంటిపై దాడి చేస్తుంటే ఎందుకు నిర్వీర్యంగా ఉన్నారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

# సుంకాల విధింపు నిలిపివేత

(మొదటి పేజి (తరువాయి)

అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు.తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ ప్రక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# సుబ్రమణ్యస్వామికి సుప్రీంలో చుక్కెదురు

(మొదటి పేజి (తరువాయి)

బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. శ్రీవారి లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

# తిరుమలలో భక్తురాలుకి పాము కాటు ప్రచారం

## అదంతా ఉత్తిదే అని తేల్చిన టిటిడి విభాగం



తిరుమల (తెలుగోడు), ఫిబ్రవరి 23 :

శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తురాలిని పాము కాటు వేయలేదని టీటీడీ ప్రకటించింది. ఆ ప్రచారమంతా అవాస్తమని తెలిపింది. సోమవారం ఈ వ్యవహారంపై టీటీడీ వివరణ ఇచ్చింది. తెలంగాణలోని భూపాలపల్లికి చెందిన భక్తురాలు మౌనిక పాదాలకు ఆర్బీ సెంటర్ వద్ద స్పర్శ తగలగానే భయభ్రాంతులకు గురైందని చెప్పింది. ఈ విషయాన్ని పక్కనే ఉన్న తన భర్తకు ఆమె తెలియజేశారంది. దీంతో ఆ ప్రాంతాన్ని అతను పరిశీలించగా.. ఓ చిన్నపాము కనిపించిందని టీటీడీ పేర్కొంది. ఆమెను వెంటనే స్థానిక అశ్వినీ ఆసుపత్రికి తరలించారని చెప్పింది. మౌనిక పాదాలను పరిశీలించిన వైద్యులు.. పాము కాటు వేయలేదని చెప్పారంది. అంతేకానీ క్యూ లైన్‌లో మాత్రం పాము కనిపించలేదని టీటీడీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. మరోవైపు మౌనికకు పాము కాటు వేయలేదని ఆమె భర్త శరత్ బాబు వెల్లడించారు. పాము కాటుకు సంబంధించిన వివరణను ఆయన ఇచ్చారు. స్వామివారి దర్శనార్థం క్యూ లైన్‌లోకి వెళ్లేందుకు మ్యూజియం వద్దకు తాము వచ్చామన్నారు. ఆ సమయంలో పసుపు రాసుకునేందుకు మౌనిక పక్కకు వెళ్లిందని చెప్పారు. పాదాలకు ఏదో పాకినట్లుగా ఉందని చెబితే.. పరిశీలించామన్నారు. చిన్న పాములా ఉందని గుర్తించామని తెలిపారు. చికిత్స కోసం అశ్వినీ ఆసుపత్రికి వెళ్లామన్నారు. అక్కడ ప్రాథమిక చికిత్స తీసుకున్న తర్వాత.. మెరుగైన వైద్యం కోసం స్విమ్స్‌కు తరలించారని పేర్కొన్నారు. అక్కడ వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించారని చెప్పారు. అనంతరం పాము కాటు వేయలేదని వైద్యులు తెలిపారన్నారు. మౌనిక పూర్తి ఆరోగ్యంగా ఉండడంతో స్విమ్స్ నుంచి మౌనికను వైద్యులు డిశ్చార్జ్ చేశారని ఆమె భర్త శరత్ బాబు తెలిపారు. అయితే భక్తురాలు పాముకాటుకు గురైందని ప్రచారం సాగింది. తిరుమల క్యూలైన్‌లో ఓ భక్తురాలు పాముకాటుకు గురైనట్లు జరుగుతున్న ప్రచారాన్ని తితిదే ఖండించింది. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తేల్చి చెప్పింది. ఈ మేరకు వాస్తవంగా అక్కడేం జరిగిందో వివరిస్తూ ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం సైతం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. తిరుమల క్యూలైన్‌లో భక్తురాలు పాముకాటుకు గురైనట్లు కొందరు చేస్తున్న ప్రచారంలో నిజం లేదు. వాస్తవానికి జరిగింది ఏమిటంటే.. వరంగల్‌కు చెందిన శరత్ బాబు, మౌనిక దంపతులు ఆదివారం రాత్రి స్వామి దర్శనం కోసం టాక్సీలో ఎస్వీ మ్యూజియం వద్దకు వచ్చారు. ఆర్.బి.సెంటర్ పార్కింగ్ ఏరియా వద్దకు రాగానే తన కాలికి పసుపు రాసుకునే ఉద్దేశంతో మౌనిక కారు నుంచి కిందకు దిగారు. ఆ సమయంలో తన కాలికి ఏదో తాకడంతో ఆమె భయంతో గట్టిగా అరిచారు. వెంటనే ఆమె భర్త శరత్ బాబు వెతికి చూడగా అక్కడ ఒక పాము పిల్ల కనిపించింది. దీంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది మౌనికను తిరుమలలోని అశ్విని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. భక్తురాలిని పరీక్షించిన వైద్యులు ఆమె పాముకాటుకు గురికాలేదని నిర్ధారించారు. అయినప్పటికీ ఆమె శ్రేయస్సుని దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్తగా తిరుపతిలోని స్విమ్స్‌లో చేర్చారు. స్విమ్స్ వైద్యులు సైతం ఆమె పాము కాటుకు గురికాలేదని చెప్పారు. అలాగే, అక్కడ కనిపించిన పాము కూడా విషపూరితం కాదని తేలింది. ఈ ఘటన జరిగిన వెంటనే తితిదే సిబ్బంది స్పందించిన తీరుకు ఆ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఉదయం ఆ దంపతులు స్వామిని దర్శించుకున్నారు. జరిగింది ఇదీ. అందువల్ల కొందరు చేస్తున్న ఫేక్ ప్రచారాలను భక్తులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది.

# మొదలైన ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజి (తరువాయి)

పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్థులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్థులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శు భాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

# కల్తీ పాలతో కిడ్నీ ఫెయిల్యూర్ నలుగురు మృతి

(మొదటి పేజి (తరువాయి)

భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణేశ్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది.

# ఉగాదికల్లా జాబ్ క్యాలెండర్

(మొదటి పేజి (తరువాయి)

విద్యావ్యవస్థ, నిరుద్యోగుల సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. ఇది ఉపాధ్యాయ వృత్తిని ఆశించే వేలాది మంది అభ్యర్థులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల పనితీరుపై ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే మురళీ మోహన్ పలు అంశాలను ప్రస్తావించారు. ఏపీలో కేజీబీవీ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతితో పాటు ఇంటర్మీడియట్ కూడా అందిస్తున్నారని, ఇక్కడ పనిచేస్తున్న వారికి ఎంటిఎస్ అమలు చేయాలని, రెగ్యులర్ ప్రిన్సిపాళ్లను నియమించాలని కోరారు. దీనికి మంత్రి నారా లోకేశ్ సమాధానమిస్తూ.. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో కేజీబీవీలకు ఎక్కువ డిమాండ్ ఉందని, అడ్మిషన్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొందని తెలిపారు. జీతాల పెంపుదలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని, కేంద్రం సహకారం అందిస్తే మరిన్ని చర్యలు

# సత్ప్రవర్తన ఖైదీలకు క్షమాబిక్ష

(మొదటి పేజి (తరువాయి)

సత్ ప్రవర్తన ఆధారంగా బయటకు పంపించాలన్నారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చాక జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో తాము సైతం జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. జీవిత ఖైదు పడిన ఖైదులు 60 ఏళ్లు వయసు దాటిన వారికి క్షమాబిక్ష ప్రసాదించాలంటూ ప్రభుత్వానికి సూచించారు. క్షమాబిక్ష కోసం జైళ్లలోని చాలామంది ఖైదీలు ఎదురు చూస్తున్నారన్నారు. ఆ తర్వాత జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లును శాసనసభ ఆమోదించింది.

# బాధ్యత, పారదర్శకత పాటించాలి..


(మొదటి పేజి (తరువాయి)

హెచ్చరించడం కాకుండా, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, శిక్షణ, మోటివేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై మాత్రం క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ కొత్త విధానం వల్ల ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. మంచి పనితీరుకు గుర్తింపు లభిస్తుందనే భావన ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచుతుందని వారు చెబుతున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం పెరగడంతో పాటు ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుందని అంచనా వేస్తున్నారు. పతి శాఖ తమ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి అమలుపై నెలనెలా నివేదికలు సమర్పించాలని సీఎం ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సేవల అందుబాటుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.రాష్ట్ర పరిపాలనలో సమర్థత, పారదర్శకత, బాధ్యతను పెంపొందించేందుకు ఈ కొత్త విధానం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పనితీరుకు ప్రాధాన్యం ఇస్తూ ఉత్తమ సేవలను ప్రోత్సహించే ఈ చర్యలు రాష్ట్ర పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# కల్తీ పాల ఘటనలో 11మందికి చికిత్స వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

## వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ వీరపాండ్యన్

రాజమండ్రి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :



కల్తీ పాల ఘటనలో ఆస్పత్రుల్లో 12 మంది ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ కమిషనర్ వీరపాండ్యన్ తెలిపారు. ఈ ఘటనలో నిందితుడిగా ఉన్న పాల వ్యాపారి 126 కుటుంబాలకు పాలు పోసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ కిడ్నీ బాధిత ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీతో కలిసి వీరపాండ్యన్ క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారు కూడా వైద్యులను సంప్రదించాలని సూచించారు. బాధితుల వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో పలువురు వివిధ ఆస్పత్రుల్లో చేరారు.



ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

## వ్యవసాయానికి బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించాలి

*తహసిల్దార్‌కు వినతి పత్రం.. రైతు సంఘం నాయకులు ..*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
వ్యవసాయాన్ని కాపాడాలని కోరుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్‌లో 50 శాతం నిధులు కేటాయించాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు పెద్దవడుగూరు తహసీల్దార్‌కి రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు వడుగూరు నారాయణ, ఆదినారాయణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం గత ఏడాది బకాయిలు వెంటనే రైతుల ఖాతాలో చెయ్యాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ధరల స్థిరీకరణకు కనీసం రూ. 3వేల కోట్లు కేటాయించాలని,ప్రకృతి విపత్తుల నిధికి రూ. 4వేల కోట్ల కేటాయించాలని, వడ్డీ రాయితీకి రూ. 2 వేల కోట్లు కేటాయించాలని, మైనర్ ఇరిగేషన్ కి కనీసం రూ. 5వేల కోట్లు కేటాయించాలని, ఇన్ పుట్ సబ్సిడీలు,పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకోవాలని, కౌలురైతులకు ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం రూ. 2లక్షల వరకు షూరిటీ లేని పంట రుణాలు ఇవ్వాలని కోరారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైతుసంఘం నాయకులు వెంకట్రాముడు యాదవ్. పోలా రంగస్వామి, ఉశేన్ పీరా, సుధాకరగౌడు, నాగేంద్ర, ముత్యాలరెడ్డి, బద్దెల రామాంజినేయులు, మల్లికార్జునయ్య, శ్రీనివాసులరెడ్డి, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.


పెద్దవడుగూరు తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

## అంగన్వాడీల ఆందోళన

*27 వరకు రిలే నిరాహార దీక్షలు .. మార్చి 2న విజయవాడలో మహాధర్నా..*

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు సిద్ధమయ్యారు. కనేకల్ మండల పరిధిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన వారు, ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ప్రాజెక్టు స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి, మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 2019 నుంచి వేతనాలు పెరగకపోవడంతో పెరుగుతున్న ధరల నేపథ్యంలో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో 42 రోజుల సమ్మె అనంతరం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య డిమాండ్లలో కనీస వేతనం రూ. 26,000 చెల్లింపు, పెండింగ్‌లో ఉన్న 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయడం, గ్రాట్యుటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించడం, వేతనంతో మెడికల్ లీవ్, హెల్పర్ల ప్రమోషన్లకు స్పష్టమైన నిబంధనలు, 164 సూపర్వైజర్ పోస్టుల భర్తీ, వేసవి సెలవులు ప్రకటించడం వంటి అంశాలు ఉన్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తమ సమస్యలను చర్చించి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.


ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్లు

## మంచికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు

*గుమ్మనూరు ఈశ్వర్..*

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
మంచికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అన్నారు. వృద్ధులు, అనాథలను ఆదుకోవటానికి గుత్తి పట్టణ బిజెపి మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత గుత్తి మండలం తురకపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటుచేస్తున్న వృద్ధాశ్రమాన్ని శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి , పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సందర్శించారు. ఇలాంటి మంచి పని చేయడానికి ముందుకు వచ్చిన హేమలతకి మా సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తామని మంచి పనికి మా కుటుంబం ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




తురకపల్లి సమీపంలో బిజెపి నాయకురాలు కందుల హేమలత ఏర్పాటు చేస్తున్న అనాథ ఆశ్రమాన్ని పరిశీలిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

# శ్రీ చెన్నకేశవస్వామి శ్రీమంతుడే కానీ, నేడు సిరి కరువు..

## అన్యాక్రాంతమైన భూమిని వదిలేది లేదు .. మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
యాడికిలోని శ్రీ చెన్నకేశవస్వామి శ్రీమంతుడే కానీ, నేడు సిరి కరువైందని మాజీ శాసనసభ్యులు, తాడిపత్రి మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. రాయలసీమ టెంపుల్ సిటీగా తాడిపత్రిని మార్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. యాడికి శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయానికి దాదాపు1200 ఎకరాల భూములు రికార్డుల పరంగా ఉందన్నారు. గ్రామ నిమిత్తం ఆ భూములు పంచాయతీకి సంబంధంగా ఉన్నాయన్నారు. అయితే ఈరోజు శ్రీ చెన్నకేశవస్వామి పరిస్థితి బాగాలేదన్నారు. శ్రీ చెన్నకేశవస్వామి భూముల రికార్డుల పరంగా పెద్ద శ్రీమంతుడని, కానీ ఇప్పుడేమో సిరికి కరువు అయిందన్నారు. ఈ సిరిని వాడుకున్నవాళ్ళు బాగుపడతారు అనుకుంటున్నారా, కష్టమే అన్నారు. కష్టం వచ్చినప్పుడు స్వామి వారిని ఈ కష్టాల్లో నుంచి బయటకు వెయ్యమని మొక్కుకుంటారే తప్ప స్వామి వారికే కష్టం వచ్చిందని, ప్రతిసారి భిక్షాందేహి అనాల్సిన అవసరం ఇకపై రాదన్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్ళి డాక్యుమెంట్లు తీసుకున్నామని, కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి 1827లోని 23 డాక్యుమెంట్లు తెచ్చినామని తెలిపారు. మీ డాక్యుమెంట్‌లకు సర్వే నంబర్ ఉందా?, విద్యుత్ శాఖ వాళ్ళు ఇచ్చినటువంటి హెచ్‌ఎల్సి నెంబర్ మీద రిజిస్టర్డ్ అయినాయని తెలిపారు. పంచాయతీ వారు డోర్ నెంబర్ ఇచ్చిండే దాని మీద రిజిస్టర్ అయినాయన్నారు. తాను ప్రజల వద్దకు పోవాలను కుంటున్నానని, ఇది రాజకీయం కాదని, యాడికి దేవస్థానం గురించి తాను మాట్లాడుతున్నానని తెలిపారు. పార్టీలకు అతీతంగా మీటింగ్ పెడతానని, వైకాపా కమ్యూనిస్టు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు గాని. ఇండిపెండెంట్లు కూడా దయచేసి రావాలని, అందరం కలసి కూర్చొని మాట్లాడు కుందాన్నారు. అన్యాక్రాంతమైన స్వామి వారి భూమిని వదిలే పరిస్థితే లేదని, కోట్లు కట్టి బిల్డింగ్లు కట్టినా వదిలేదన్నారు. ఈ పెద్ద మనుషులందరిని కూర్చోబెట్టి పరిష్కారం మార్గం అడుగుదామని అనుకుంటున్నానని, ఏం చేద్దాం, ఎలా చేద్దాం. అనే ఉద్దేశంతోనే


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

అడగాలను కుంటునాన్నని, ఈసారి బ్రహ్మోత్సవాలకు ఎవరూ రూపాయి ఇవ్వకండి, దేవుడు తనకు ఇచ్చాడని, ప్రజల దగ్గరకి చందాలకు రారన్నారు.
స్వామివారి పాదాలు మొక్కుతానని, అభివృద్ధి కోసం ప్రజల కాళ్ళు పట్టుకునేందుకు సిద్ధమేనని, వదిలే ప్రసక్తి లేదన్నారు. కొందరి స్వార్థానికోసం యాడికి అభివృద్ధిని ఆపేది లేదని, శ్రీ చెన్నకేశవస్వామి వారి బాగోగులు చూసే బాధ్యత యాడికిలోని ప్రతి ప్రాణికి ఉందన్నారు. తనను ఎవ్వరూ ఏమి చెయ్యలేరని, యాడికి పంచాయతీ ఎన్నికలలో ఓడిస్తారని, రాజకీయాలు తమకు బ్రతుకు తెరువు కాదన్నారు. తాడిపత్రిలోని ఆర్యవైశ్యులు సీబీ రోడ్ మీద వాసవి మాత అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశారని, ఇప్పుడు మళ్ళీ తాను సజ్జలదిన్నె రోడ్డులో ఏర్పాటు చెయ్యమని రిక్వెస్ట్ చేసినానని తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రజలు తమపై నమ్మకంతో ఉన్నారని, తాము ప్రజలకు రుణపడి ఉన్నామని తెలిపారు. అశ్వర్థం బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిగాయన్నారు. వక్ఫ్ బోర్డులో 15 నెలలకు 84లక్షల రూపాయలు చూపారని, హాజీవలి దర్గాను సుందరమయంగా మార్చారన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల అభివృద్ధి కోసం పాటు పడుతానన్నారు. రాయలసీమ టెంపుల్ సిటీగా మార్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.



## చంద్రగ్రహణం నేపథ్యంలో.. 3న స్వామివారి కల్యాణం

*ఉదయం7 గంటల నుండి రథోత్సవం.*


**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
యాడికి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుండి మార్చి 6 వ తేదీ వరకు జరగనున్నాయి. అయితే మార్చి మూడవ తేదీచంద్రగ్రహణం కారణంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం మంగళవారం తెల్లవారు జామున 3 గంటలకు నిర్వహించాలని వేదమూర్తులు, కమిటీ వారు నిర్ణయించారు. కళ్యా ణోత్సవం అనంతరం ఉదయం7 గంటలకు హోమం, నిర్వహించి పురవీధుల గుండా శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం (తేరు)ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు ముగించాలని నిర్ణయించినట్లు పధాన అర్చకులు హరికృష్ణ శర్మ స్వామి తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా స్వామివారి రథం ఉదయమే లాగుతారని, ప్రజలు గమనించాలని వారు కమిటీ సభ్యులు తెలిపారు. 24వ తేదీ ఉదయం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారికి పందిరి ఏర్పాటు కార్యక్రమం, సాయంత్రం భక్త సమూహం మధ్య స్వామివారి పటం, నల్లకుండల ఊరేగింపు నిర్వహిస్తారు.

# మండలంలో ఎంపీడీవో ప్రభాకర్ సుడిగాలి పర్యటన

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గుత్తి ఎంపీడీవో ప్రభాకర్ సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. సందర్భంగా ఆయన గుత్తి మండల పరిధిలోని కొత్తపేట ఇస్సురాళ్ల పల్లి గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించారు. కొత్తపేట గ్రామంలో జరుగుతున్న సాక్షరత కార్యక్రమాన్ని పరిశీలించారు. సంపూర్ణ అక్షరాలు సాధించేందుకు బాధ్యత యుతంగా పనిచేయాలని సూచించారు. ఇందులో భాగంగానే గుత్తి మండల పరిధిలోని ఇసు రాళ్లపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. తరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రణాళిక బద్ధంగా చర్య కీర్తన ప్రసాదించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయన విద్యార్థుల కోసం సిద్ధం చేసిన భోజనాన్ని ఆయన పరిశీలించాలి. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని ఆయన సిబ్బందికి సూచించారు


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రభాకర్


ఇస్రార్లపల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభాకర్.


కొత్తపేట సాక్షారత కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రభాకర్


మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ముళ్ల సర్మస్ వలి

## యూరియా కావాలంటే కాంప్లెక్స్ తీసుకోవాల్సిందేనా

*రైతును దోచుకుంటున్న ఫర్టిలైజర్స్ యజమాన్యులు పట్టించుకోని అధికారులు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ముళ్ల సర్మస్ వలి ..*

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
మండలంలో రైతులు యూరియా కొనాలంటే కాంప్లెక్స్ తప్పనిసరి అని ఫర్టిలైజర్ యాజమాన్యంలో రైతులను దోచుకుంటున్నారని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు ముల్లా సర్మస్ అన్నారు. స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్మాస్ వలి మాట్లాడుతూ రైతులకు యూరియా సరైన మోతాదులో అందించాలన్నారు. సరైన మోతాదులో దొరకక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. అదేవిధంగా ఫర్టిలైజర్ యజమానులు కాంప్లెక్స్ కొంటే యూరియా ఇస్తామని షరతులు పెడుతున్నారు. యూరియా ప్రభుత్వ ధర 270 రూపాయలు అయితే ఫర్టిలైజర్స్ వారు 350 రూపాయలు అమ్ముతున్నారని యూరియా కావాలంటే దాదాపు 1500 రూపాయలు పెట్టి కాంప్లెక్స్ కొనాలని షరతులు పెడుతున్నారన్నారు. ఇంత తతంగం నడు స్తున్న అధికారులు మాత్రం స్పందించడం లేదన్నారు. అదేవిధంగా అప్పుల బాధతో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రైతుకు పంట కు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి బషీర్ అహ్మద్ కవుల రైతు కనేకల్ మండలం అధ్యక్షుడు కొత్తపల్లి లక్ష్మన్న, రైతుకూలి మండల సహాయ కార్యదర్శి కొత్తపల్లి తిప్పేస్వామి, ఇందిరమ్మ కాలనీ దాదు, రవి ఎల్లప్ప, వన్రక్క, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం అధ్యక్షుడికి పరామర్శ

*యువనేత గుమ్మనూరు ఈశ్వర్..*

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
గుత్తి పట్టణ కమ్మ సంఘం అధ్యక్షులు గోపినేటి సురేంద్ర తల్లి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి ,పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సోమవారం గోపినేటి సురేంద్ర ఇంటికి వెళ్లి వారి అమ్మగారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సురేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ బిజెపి నాయకురాలు కందుల హేమలత , మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సురేంద్ర కుటుంబాన్ని పరామర్శిస్తున్న టిడిపి గుత్తి మండల ఇంచార్జ్ ఈశ్వర్, బిజెపి నాయకురాలు కందుల హేమలత

# ఘనంగా ప్రపంచ ఆలోచన దినోత్సవం

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
యాడికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ -4 ఆవరణలో స్కౌట్ వ్యవస్థాపకులు రాబర్ట్ బెడన్ పావెల్, ఆయన శ్రీమతి ఓలవీ బడెన్ పావెల్ జయంతి ప్రపంచ ఆలోచన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినమండల విద్యాధికారి యం. కాశప్ప మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లల కు సేవాభావం, క్రమశిక్షణ, సహాయం చేసే మంచి లక్షణాలు అలవాటు చేయడంలో స్కౌట్ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. భవిష్యత్ లో ఈ స్కౌట్ కార్యక్రమం లకు తన వంతు పాఠశాల కు సహాయం చేస్తానని తెలియపరచి, స్కౌట్ మాస్టర్, మరియు పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు, మరియు విశ్రాంత హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయమ్మ స్కౌట్ యూనిట్ కి కొ ఏడు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్ లో స్కౌట్ కార్యక్రమంలో భాగంగా ఏదైనా ఆర్థిక సహాయం అందించడానికి తన వంతు ఎల్లప్పుడూ ముందు ఉంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా మేడమ్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నే ఇటువంటి మంచి క్రమశిక్షణ కలిగిన స్కౌట్ గురించి తెలియపరచి ఆపద సమయంలోను, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సహాయ , సహకారాలు చేసే విధంగా చిన్న వయసులోనే ఆలోచన చేసే మంచి కార్యక్రమం స్కౌట్ అని కొనియాడారు. ఈ సందర్భంగా దాత ఐన


విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయురాలు విజయమ్మను సన్మానించి అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయు బృందం

విజయమ్మని పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, శైలజ కుమారి, రవీంద్ర, స్కౌట్ మాస్టర్ వరలక్ష్మీ, పద్మావతి, రంగస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్కౌట్ గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

**అనంతపురం కల్చరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
శ్రీవారి సేవకులు విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్, స్కేల్ ,గ్రాఫిక్స్ బుక్ తదితర స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ రాము మాట్లాడుతూ శ్రీవారి సేవకులు సేవా కార్యక్రమాలు అనంతపురంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది 50 మంది పిల్లలకి ఒక సెట్ ఒక్కొక్కరికి దాతలు నాగరాజు, శివ, సహాయ సహకారాలతో శ్రీవారి సేవకులు పిల్లలకి పరీక్షా సమయంలో కావలసినటువంటి నాలుగు, పెన్నులు , రెండు పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్, గ్రాఫ్ బుక్ అందజేయడం జరిగిందిఅన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవకులు శివ నాగరాజు హనుమంతు ప్రసాద్ అనిల్ ప్రకాష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన దృశ్యం

# అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

## అంగన్వాడీ వర్కర్లు,ఆయాల రిలే నిరాహార దీక్షలు ..

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, సిఐటియు మద్దతుతో సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో ఐసిడిఎస్ కు కేటాయింపులు తీవ్రంగా తగ్గుతున్నాయని, దీనివల్ల అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యమవుతోందని విమర్శించారు.అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మినీ అంగన్వాడీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, వర్కర్లు,హెల్పర్లు,మినీలకు సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్పర్లకు మెయిన్ వర్కర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంలో నాణ్యతతో పాటు పరిమాణాన్ని కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్వాడీలపై పని భారం పెరుగుతున్నప్పటికీ వేతనాలు, సౌకర్యాలు పెరగకపోవడం తీవ్ర అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఇదే ఎమ్మార్వో కార్యాలయం వద్ద అంగన్వాడీ హెల్పర్లు రిలే దీక్షలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే ఈ నెల 27వ తేదీ నుంచి పీడీ కార్యాలయం ఎదుట దీక్షలు కొనసాగిస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే మార్చి 2న విజయవాడ లో జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షలో సిఐటియు నాయకులు బాబ్జాన్, సిఐటియు శ్రామిక మహిళ నాయకులు శ్రీదేవి, భాష, దండోరా నాయకులు, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు భారతి, రజియా, రజిత, సెక్టార్ లీడర్లు పుష్ప, వసంత, అరుణ, కృష్ణవేణి, సత్యనారాయణమ్మ, జయసుధ, శశికళ, జయలక్ష్మి, చైతన్య, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్



మహంకాళి ఆలయంలో హుండీ పగులకొట్టి నగదును తస్కరించిన దృశ్యం

## మహంకాళీమాత ఆలయంలో చోరీ

**బత్తలపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** మండలంలోని కాటికోటేశ్వర క్షేత్రంలో గల మహంకాళీమాత ఆలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఐదుగురు యువకులు చోరీకి పాల్పడ్డారు. ఉదయం సుమారు 4 గంటల సమయంలో ఆలయంలోకి ప్రవేశించిన దుండగులు అమ్మవారి మెడలోని సుమారు మూడు గ్రాముల బంగారు గిన్నెబొట్టును అపహరించడంతో పాటు హుండీని పగులగొట్టి అందులోని నగదును తీసుకెళ్లారు. ఈ ఘటన సీసీ కెమెరాల్లో రికార్డైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న హలకూరు కాంతరాజు

## రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ 1న భారీ బహిరంగ సభ

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** గ్రేటర్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ కడపలో మార్చి 1న భారీ బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరాలని మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ పిలుపునిచ్చారు.హిందూపురంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సోమవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ నిర్వహించే ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ శాసనసభ్యులు ఎస్సీ మోహన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా నియోజకవర్గాల సమన్వయకర్తలు ఎస్ ఎల్ ఈరలకప్ప, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, దీపిక వేణు రెడ్డి,గంగుల సుధీర్ రెడ్డి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# అంగరంగ వైభవంగా శ్రీ కెంచమాంబ దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** అమరాపురం మండలం గౌడన కుంట గ్రామంలోని శ్రీ కెంచమాంబ దేవి అమ్మవారి దేవాలయంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నంది విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఉత్సవమూర్తిని బండారు చెట్టు దగ్గరకు మేళతాళాలతో తీసుకువెళ్లారు. టీ కార్యదర్శి మార్గ దర్శనం . ఆలయ ప్రధాన అర్చకులు చిదానంద స్వామి, దొడ్డయ్య స్వాములు శ్రీ కెంచమాంబ దేవి, నాగ దేవతకలు నవగ్రహాలకు, అభిషేకం చేశారు. నంది విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రధాన అర్చకులు అశ్వత్ నారాయణ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు, యజమానుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అమరాపురం మండలం నుండే కాకుండా సమీప కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో సోమేనహల్లి జానకల్లు ఒక్కలిగ కులస్తులు, బంధుమిత్రులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నంది విగ్రహం ప్రతిష్ఠ చేసిన దృశ్యం



శ్రీ కెంచమాంబ దేవికి పూలతో అలంకరణ
శ్రీ కెంచమాంబ దేవి మూల విగ్రహం



శ్రీ కెంచమాంబ దేవి ఆలయం . శ్రీ కెంచమాంబ దేవిని పురవీధుల గుండా ఊరేగిస్తున్న దృశ్యం




ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసి బయటికి వస్తున్న విద్యార్థులు

## సజావుగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు సజావుగా జరిగాయి. మొదటి సంవత్సరం 331 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 9 మంది గైరాజర్ అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశామని, తాగునీటి వసతి కల్పించినట్లు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్..

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** అమరాపురం మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యారినీ విద్యార్థులకు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గణేష్ ఆల్ ద బెస్ట్ తెలిపారు. పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పాస్ కావాలని ఆయన కోరారు.




## కడప బహిరంగ సభకు తరలిరండి

### మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్..

**హిందూపురం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** గ్రేటర్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని ఎండగడుతూ కడపలో మార్చి 1న నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తరలిరావాలని మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. హిందూపురంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యంగా రైతులు శ్రీ సత్య సాయి జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తామే ఆపేశామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానిస్తే చంద్రబాబు స్పందించలేదని ఆమె మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు రాయలసీమకు చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. చంద్రబాబు స్పందించకపోతే ఉద్యమాన్ని ఇదేవిధంగా కొనసాగిస్తూ ముందుకు సాగుతామన్నారు. 2029లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కచ్చితంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రానున్న రోజుల్లో సీమకు న్యాయం జరగాలంటే ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , హిందూపురం సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి, మడకశిర సమన్వయకర్త ఈరలకప్పవైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఉపవాస దీక్షపరులకు ఇఫ్తార్ విందు

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నియాజ్ బాషా ..

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షపరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమకు ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హీరాపురం నియాజ్ బాషా పేర్కొన్నారు. స్థానిక 5నెంబర్ బీడీ పరిశ్రమలో సోమవారం హీరాపురం నియాజ్ బాషా ఉపవాస దీక్షపరులకు ఇఫ్తార్ విందునిచ్చారు. ఈ ఇఫ్తార్ విందుకు మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ పేరం నాగిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా హీరాపురం నియాజ్ బాషా మాట్లాడుతూ రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందదాయకమైన, ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుందని తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకచోట చేరి స్నేహభావంతో పాల్గొనడం నిజమైన ఐక్యతకు నిదర్శనమన్నారు. ఇఫ్తార్ విందు ద్వారా ప్రేమ, శాంతి, మత సామరస్యానికి మరింత బలం చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అల్లాహ్ దయతో అందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని ప్రార్థిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హయత్ బాషా ఖాద్రీ, వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అయూబ్, మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి, మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహమాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు హీరాపురం గయాజ్ బాషా (మున్నా), ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో ఉపవాస దీక్షపరులకు వడ్డిస్తున్న హీరాపురం నియాజ్ బాషా


# పట్టుదలతో చదివితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ..

## దనిక్ భారత్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ బాలలత ..

**కనేకల్ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** పట్టుదలతో చదువుకుంటేనే విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు చేరే అవకాశం ఉంటుందని దనిక్ భారత్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ బాలలత తెలిపారు. పంచాయతీ పరిధిలోని శ్రీ విద్యానికేతన్ ఈఎంఐ స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్య నికేతన్ పాఠశాల యాజమాన్యం బాలాలతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రెండుసార్లు సివిల్స్‌కు ఎంపికైన బాలలత మాట్లాడుతూ అద్భుతమైన వాతావరణంలో విద్యానికేతన్ పాఠశాల ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యాసంస్థల ద్వారా అనేకమంది విద్యార్థులు అత్యున్నతమైన విజయాలు సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు అత్యుత్తమమైన విలువలతో కూడిన విద్యను అందించడమే కాకుండా కల్చరల్ ఆక్టివిటీ ప్రోగ్రాంలో సైతం ముందుంది అన్నారు. కష్టపడి చదివే మనస్తత్వం కృషి పట్టుదల అలవర్చుకోవడం వల్ల విద్యార్థులు దేశ దిశా, దశ మార్చవచ్చాన్నారు. ఎంతోమంది తనవైకల్యాన్ని కించపరిచినప్పటికీ ఆత్మవిశ్వాసంతో పట్టుదలతో విజయం వైపు ముందుకు దూసుకు వెళ్ళాలని అలాంటి పట్టుదల విద్యార్థినిలు అలవర్చుకోవడం వల్ల ఎదుగుతున్న భారతదేశానికి ఆక్సిజన్ ఇచ్చినట్టు అవుతుంది అన్నారు. దీనివల్ల ఎదుగుతున్న భారతదేశానికి ఎదిగే అవకాశం విద్యార్థులు కల్పించినట్టు అవుతుందన్నారు. ఉద్యోగాలు చేసే స్థాయి నుండి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎంటర్ప్రెనేర్లుగా గుర్తింపు తెచ్చుకుంటు. గొప్పగా ఎదగాలన్నారు. ఇంటర్మీడియట్ దశ చాలా అద్భుతమైన టర్నింగ్ పాయింట్ అని అద్భుతమైన నిర్ణయాలు తీసుకోవడం వల్ల అద్భుత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. ఏ కాలేజీలో ఇంటర్నెట్ చదివినప్పటికీ కష్టపడి ఇచ్చేది మనస్తత్వం అలవర్చుకోవాలి లక్ష్యం వైపు వెళ్లాలని పట్టుదల కోరిక ఉన్నవాళ్లు ఎప్పుడైనా నన్ను కల వచ్చింది దీనివల్ల మంచి గైడెన్స్ అందించి ఉన్నత స్థాయికి వేరే అవకాశం కల్పించడానికి తన వంతు సహాయంగా కృషి చేస్తామని ఆమె అన్నారు. ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ సంస్థ ద్వారా ఎంతో మెలకువలతో కూడిన అడ్వాన్స్ విద్యను మార్గాన్ని అందించడానికి ఈ సంస్థ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. పదవ తరగతి చదువుతున్న మహాలక్ష్మి అనే విద్యార్థి ప్రతిభ చూసి ఎంతో గర్వించారు ఇలాంటి అత్యుత్తమమైన ప్రతిభ మారుమూల ప్రాంతంలో ఉన్న విద్యార్థికి ఉండటం వల్ల కాశీ పట్టుదలతో ఈ అమ్మాయి చదవడం వల్ల ఐఏఎస్ స్థాయికి చేరుకునే వీలుంటుంది అన్నారు. కాబట్టి విద్యార్థులు పట్టుదలతో చదివి దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్ లక్ష్మీ వదిన కౌసల్య లను ప్రత్యేకంగా అభినందించారు. పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకునే విధానం,గురించి మెలకువలను ఏ విధంగా ఎగ్జామ్ రాయాలి అనే దానిపై విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ పాఠశాల కు చెందిన విద్యార్థులు 2026 సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ ఎడ్యుకేషన్ యాజమాన్యం పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న దనిక్ భారత్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ బాలలత



బాలలతను సత్కరిస్తున్న విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం రవికుమార్ లక్ష్మీ కౌసల్య

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు రిలే నిరాహార దీక్షలు..

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :** పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలకు రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా గుత్తి పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం దగ్గర సోమవారం రిలే నిరాహార దీక్షలు దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి రమేష్, అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి రేష్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి, మెయిన్ సెంటర్లుగా మార్చాలి. గ్రాట్యుటీ అమలుకు గైడ్లెన్స్ రూపొందించాలి.వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలి.హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలి.పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలి.లబ్దిదారులకు ఆయిల్, కందిపప్పు క్వాంటిటీ పెంచాలి, మెనూ ఛార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచేయాలి.ప్రీస్కూల్ను బలోపేతం చేసేందుకు 5 సం॥ లోపుల పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జి.ఓ ఇవ్వాలి. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి.ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. దీక్షలో కూర్చున్నవారు రేష్మ, గంగమ్మ, కళ్యాణి, జయంతి, మహాలక్ష్మి, పార్వతి, శోభ, అరుణ,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్, మారి తదితరులు పాల్గొన్నారు.



ఐసిడిఎస్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న అంగన్వాడీ వర్కర్లు



జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

# విద్యార్థుల అన్నం దోచుకుంటే ఊరుకోం..

*బియ్యం పక్కదారి పట్టించిన ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి*
*జిల్లా కలెక్టర్‌కి ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతిపత్రం..*

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుప్రధానోపాధ్యాయుడు అవినీతి అక్రమాలు పై విచారణ చేపట్టాలని కర్నూలు జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మాట్లాడుతూ అక్షరాస్యతలో వెనకబడిన కౌతాళం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని,పౌష్టిక ఆహారాన్ని ప్రధానోపాధ్యాయుడు పక్కదారి పట్టించి బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. 16వ తేదీ సెలవు రోజు మధ్యాహ్నం సమయంలో పబ్లిక్‌గా వాహనాల్లో తరలించారన్నారు.
అదేవిధంగా పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక తరగతులు కోసం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే వారికి పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలలో బియ్యమే కాకుండా ఎన్నో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు 17వ తేదీ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేయడంతో వెంటనే అధికారులు హడావుడి చేసి పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడిపై విచారణ జరిపి అక్రమాలు జరిగాయని వెంటనే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామని తెలియజేసి తీరా ఆయనకు అనుకూలంగా విచారణ నివేదికలను తయారుచేసి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల కడుపు కొడుతూ,విద్యార్థుల నోటి దగ్గర కూడును దోచుకుని సొమ్ము చేసుకుంటున్నా ప్రధానోపాధ్యాయుడిపైన, అనుకూలంగా వత్తాసు పలుకుతున్న మండల విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతి అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కర్నూల్ నగర అధ్యక్షుడు అభి తదితరులు పాల్గొన్నారు

# గోవధకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*హిందూ సంఘాలు డిమాండ్ ..*

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
కౌతాళం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆవు, లేగదూడను అతి కిరాతకంగా హతమార్చి మాంసం విక్రయించేందుకు ప్రయత్నించిన ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం తెల్లవారుజామున మాంసం విక్రయదారులు ఒక ఆవు, దూడని తీసుకుపోతుండగా అక్కడున్న హిందూ సంఘ యువకుడు గమనించి నిలదీశాడు. ఎమ్మిగనూరు సంతకని చెప్పి నిర్మానుష ప్రదేశంలోకి తీసుకెళ్లి వాటిని చంపారు. ఈ విషయం తెలుసుకున్న హిందూ సంఘాల నాయకులు ఘటన స్థలానికి చేరుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐ. అశోక్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గోవధకు పాల్పడిన వారిని చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలని హిందూ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు స్థానిక హిందూ సంఘాలు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఇలాంటి సంఘటనలు సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తాయని, అధికారులు అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మతో రామకృష్ణ, విశ్వహింద పరిషత్ సీనియర్ నాయకులు మారుతి మోహన్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, గిరి, చంద్ర, విజయ్ కుమార్, పరశురాం, పరమేష్, అశోక్, ఎల్లప్ప, అనిల్ కుమార్, గురు, కృష్ణ, విరాట్ హిందుస్థాన్ సంఘం నాయకులు హిందూ సంఘాలు ధార్మిక సంఘాలు నాయకులు పాల్గొన్నారు.




పోలీసు స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న హిందూ సంఘాల నేతలు

# ఉద్యోగుల హక్కుల సాధనకు ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ పోరాటం

*జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.విజయరత్నం..*

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
విజయవాడ లో సోమవారం భవన్ గాంధీనగర్ శ్రీ కృష్టాతేజా ఫంక్షన్ హాలులో ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయీస్ యూనియన్ విజయవాడ జోన్– 2 నిర్మాణమహాసభ ఇ.యు రాష్ట్ర కార్యదర్శి పులి జార్జిబాబు అధ్యక్షతన జరిగింది.



ఈసమావేశంలో ముఖ్యఅతిధిగా జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.విజయరత్నం గారు హాజరై మాట్లాడుతూ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగుల హక్కులసాదనకోసం, సంస్థ పరిరక్షణకోసం ఎన్నోపోరాటాలు, త్యాగాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. విశిష్ట అతిధులుగా ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఏపి మున్సిఫల్ సర్వీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తిమ్మసర్తి నాగేశ్వరరావు,యన్టీఆర్ జిల్లా చైర్మన్ బత్తిన రామకృష్ట లు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగులకోసం వీలినం అనంతరం ఆర్టీసి ఉద్యోగులు కోల్పోయిన రాయితీలను,సౌకర్యాలను,హక్కులను సాదించిపెడుతున్నది. ఒకేఒక్క యూనియన్ ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని బొప్పరాజు అన్నారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఇ.యు రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య,డిప్యూటీ జెనరల్ సెక్రటరీ యం.డి.ప్రసాధ్ తో మాట్లాడుతూ ఏప్రిల్ 15 న ఒంగోలులో జరుప తలపెట్టిన 28 వ రాష్ట్రమహాసభలు ఎంప్లాయీస్ యూనియన్ 75 సం॥లోకి అడుగు పెట్టిన సందర్భంగా వజ్రత్సోవ వేడుకలు జరుపున్నవి జయప్రధం చేయాలని పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు

## విజేతలకు నగదు పంపిణీ .. పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ పంచాయతీ మజరా గ్రామం బాపురం గ్రామంలో వెలసిన శ్రీ గంగాదేవి రథోత్సవం సందర్భంగా సోమవారం అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు బాపురం క్షేత్ర పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 9 జతల కాడెద్దులు హోరాహోరీగా తలబడ్డాయి. ఇందులో రాయచూరు జిల్లా రాయదుర్గం గ్రామానికి చెందిన రైతు వెంకటేష్ నాయక్ చెందిన ఎస్ఎన్ఆర్ బుల్స్ నిర్ణీత సమయంలో 7083 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. తుగ్గలి మండలం జొన్నగిరి గ్రామానికి చెందిన అద్దకి మస్తాన్, జొన్నగిరి మస్తాన్ యాదవ్ కాడెద్దులు 6992 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. గుడేకల్ గ్రామానికి చెందిన ఆకుల మంగయ్య కాడెద్దులు 6656 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలువగా, అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన పవన్ కుమార్ ఎంజీ బుల్స్ 6600 అడుగులు లాగి నాల్గవ స్థానంతో సరిపెట్టుకున్నాయి. గుడేకల్ గ్రామానికి చెందిన గుడేకల్ రాజేష్ కాడెద్దులు 5700 అడుగులు లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలలో విజేతలుగా నిలిచిన కాడెద్దుల యజమానులకు వరుసగా కల్లుకుంట గ్రామ రైతుల తరుపున రూ. 25 వేలు, బ్యాడిగి రాఘవేంద్ర, సురేష్ రెడ్డి తరుపున రూ. 20 వేలు, నర్సిరెడ్డి, ఉచ్చారెడ్డి తరుపున రూ. 15 వేలు, ముచ్చిగిరి గ్రామానికి చెందిన నరసప్ప తరుపున రూ. 10 వేలు, పూజారి అయ్యపురెడ్డి తరుపున రూ. 5 వేలు నగదును పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. శ్రీ గంగాదేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నతుంబళం, బాపురం గ్రామాల ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ



బండలాగుడు పోటీలలో నాల్గవ, ఐదవ స్థానాల్లో నిలిచిన కాడెద్దుల యజమానులకు రూ. 10 వేలు, 5 వేలు నగదు అందజేస్తున్న దృశ్యం



బాపురంలో అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు జరుగుతున్న దృశ్యం



బండలాగుడు పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కాడెద్దుల యజమానులకు రూ. 25 వేలు, 20 వేలు, 15 వేలు నగదును అందజేసిన పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ

# వ్యవసాయ రంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలి

## రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
వ్యవసాయ రంగానికి తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు అంజినేయ, సీపీఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయానికి సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. వార్షిక బడ్జెట్‌లో ప్రధాన రంగమైన వ్యవసాయానికి తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ ఏడాది నిధుల్లో కోత విధించడాన్ని తీవ్రంగా విమర్శించారు. అన్నదాత సుఖీభవ, విత్తన రాయితీ, పంటల భీమా, ధరల స్థిరీకరణ, సాగునీటి ప్రాజెక్టులు తదితర పథకాలకు కోతలు విధించడం రైతులకు భారంగా మారిందన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునేలా తక్షణమే తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ జెర్మియాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజు, కుమ్మరి చంద్ర, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, దస్తగిరి, నాగరాజు, మహమ్మద్, నరసింహులు, బాబు తదితరులు పాల్గొన్నారు.




ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు అంజినేయ




డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఐ జెర్మియాకు అందజేస్తున్న రైతు సంఘం నాయకులు




# ఆటో లైన్ వివాదంతో ఇరువర్గాల ఘర్షణ

*14 మందిపై కేసు నమోదు..*

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో ఆటోలు లైన్‌లో పెట్టుకునే విషయంలో నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఇరువర్గాలకు చెందిన 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 21న ఎమ్మిగనూరులో ఆటోలు లైన్‌లో పెట్టుకునే అంశంపై హనుమాపురం గ్రామానికి చెందిన పూజారి నవీన్ మరియు బోయ రామాంజనేయులు మధ్య వాగ్వాదం చోటుచేసుకుందన్నారు. ఇదే వివాదం మరుసటి రోజు (22న) హనుమాపురం గ్రామంలో బోయ రామాంజనేయులు ఇంటి వద్ద ఇరు కుటుంబాల ఘర్షణకు దారి తీసిందని తెలిపారు. ఈ గొడవలో ఆటోల అద్దాలు పగులగొట్టుకోవడంతో పాటు ఇరువర్గాలకు రక్త, మూగ గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు 14 మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. గ్రామంలో పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగా ఉందని తెలిపారు.

# సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ

## మండల అభివృద్ధికి కృషి.. ఎంపీపీ శ్రీవిద్య..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
పెద్దకడబూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ఐదవ వార్డులో, ఎన్టీఆర్ కాలనీ లక్ష్మీపేటలో ఉపాధి హామీ పథకం కింద రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ – 1 సుజాత ఆధ్వర్యంలో సోమవారం వైసీపీ నాయకులు భూమిపూజ చేశారు. ఎస్సీ కాలనీలో జబద మూకన్న ఇంటి నుంచి మంచోది సుదర్శనం ఇంటి వరకు, అలాగే లక్ష్మీపేటలో మొత్తం రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ – 1 సుజాత, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ విభాగం తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, వైసీపీ బీసీ సెల్ నాయకులు మొట్రు ఈరన్న, మొట్రు దస్తగిరి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీవిద్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకం కింద రూ. 75 లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందులో పెద్దకడబూరు గ్రామానికి రూ. 20 లక్షలు, కంబదహాల్ కు రూ. 15 లక్షలు, కల్లుకుంట, రంగాపురం, హనుమాపురం గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున విడుదల అయ్యాయని పేర్కొన్నారు. ముచ్చిగిరి, గవిగట్టు గ్రామాలకు రూ. 5 లక్షల చొప్పున మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ నిధులతో ఆయా గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపడతామని, ఇందులో భాగంగానే పెద్దకడబూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో మండలంలోని ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ శ్రీవిద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బారుసబ్బు అనిల్, ప్రసాద్, మేకల రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీవిద్య



ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న వైసీపీ నాయకులు
బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

# విద్యార్థుల దాహం తీర్చిన సర్పంచ్ పాల్ దినకర్

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
కౌతాళం మండలం కేంద్రంలోని స్కూల్‌లో విద్యార్థులకి మధ్యాహ్నం భోజనానికి నీరు లేకపోవడంతో వారు పడుతున్న కష్టాన్ని చూసి సర్పంచ్ పాల్ దినకర్ నీటిపైపు లైన్ వేయించారు. స్కూల్‌లో దాదాపు 300 నుండి 400 వరకు పిల్లలకు నీటి సమస్య ఉందని అని పేరెంట్స్ సమావేశంలో స్కూల్ హెడ్ మాస్టర్ చెప్పడతో స్పందించిన సర్పంచ్ పాల్ దినకర్ పంచాయితీ సెక్రటరీ సహకారం, స్కూల్ ఛైర్మన్ ఈరన్న వైస్ చైర్మన్ ఎన్టీఆర్ నగర్ బాషా తదితరులు వాటర్ ట్యాంక్ నుండి నేరుగా స్కూల్‌కు పైపులైన్ వేసి వేయించారు. నీటి సమస్య తీర్చినందుకు సర్పంచ్ పాల్ దినకర్‌కు స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.



# ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

*మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి ..*

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
పేదరికం లేని సమాజమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం 2026–27 బడ్జెట్ లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంత్రి డిఎస్ బీవీ స్వామి మాట్లాడుతూ షెడ్యూల్ కులాల ప్రజల విద్యా, పురోగతి, సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, వారి హక్కుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్ లో రూ.11,118 కోట్లు సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించాం. ఎస్సీసబ్ ప్లాన్ కింద రూ. 20,643.57 కోట్ల రూపాయల్ని కేటాయించడం జరిగింది. ఇది గతేడాది కంటే రూ. 362.65 కోట్లు ఎక్కువ. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వినియోగంపై రెగ్యులర్ గా నోడల్ ఏజెన్సీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. వసతి గృహాల నిర్మాణాలకు రూ.581 కోట్లు, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల కింద రూ. 389 కోట్లు, పోస్టు మెట్రిక్ ఉపకార వేతనాల కింద 3,23 కోట్లు, ఉచిత విద్యుత్ కి రూ. 300 కోట్లు, ఆదర్శ గ్రామీణ యోజనకు రూ. 185 కోట్లు, అత్యాచార బాధితులకు ఆర్థిక సాయం కోసం రూ. 90 కోట్లు, హాస్టల్ భవన నిర్మాణాలకు రూ. 64 కోట్లు, కులాంతర వివాహ పథకానికి రూ.13.95 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. పేద పిల్లల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడాలి, వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలి అనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మెదట్లోనే రూ.143 కోట్లతో 783 హాస్టళ్లకు మరమ్మతులు చేయటం జరిగింది. రూ. 55 కోట్లతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా అదనపు టాయిలెట్లను ఏర్పాటు చేశాం. రూ. 60 కోట్లు సాస్కి నిధులతో ఆర్వో ప్లాంట్లు, మస్కిటో నెట్ లు ఏర్పాటు చేశాం. 2025–26 బడ్జెట్ లో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు రూ. 365 కోట్లు ఖర్చు చేశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ ఖర్చు పెట్టలేదు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఉమ్మడి జిల్లాకొక వైద్యాకారిని నియమించాం.అనారోగ్యం పాలైన విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం. తీవ్ర అనారోగ్యానికి గురైన పలువురు విద్యార్థులకు సీఎం చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్ నిదులిచ్చి ప్రాణాలు కాపాడారు. 150 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇస్తున్నాం, శిక్షణ అనంతరం వారికి జర్మనీలో ఉపాధి కల్పిస్తాం. 340 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత సివిల్స్ కోచింగ్ ఇస్తున్నామని అయన అన్నారు.

# జైన్ సాధువుల ఆశీస్సులు పొందిన ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
గురునానక్ కాలనీలోని జైన్ తేరాపంత్ భవన్‌కు విచ్చేసిన జైన్ తేరాపంత్ ఆచార్య మహాశ్రమణ్ శిష్యులు రష్మీమునిశ్రీ, శివయుష్ మునిశ్రీలను సోమవారం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. రాజస్థాన్ నుంచి దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తూ విజయవాడకు చేరుకున్న జైన్ సాధువులను ఎంపీ కేశినేని శివనాథ్ జైన్ తేరాపంత్ భవన్‌లో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాధువులు అహింస, సద్గుణాలు, దురాలవాట్ల నివారణపై ఆధ్యాత్మిక బోధనలు అందించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువల పెంపొందనకు జైన్ సాధువుల సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. వారి పాదయాత్రలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంచుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజ ప్రముఖులు దినేష్ జైన్, శ్యామ్ సుఖా, జగదీష్ జైన్, మనోజ్ పుగ్లియా, రాజ్‌కుమార్ బైడ్, సంగీత దుగర్, సందీప్ కోఠారి, టిడిపి నాయకులు పీతా బుజ్జిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# రేపు నీళ్ల ట్యాంకు ప్రారంభం

*ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి..*

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**



కౌతాళం మండలం బదినేహల్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాటు చేసిన నీటి పైపులైను, ట్యాంకులను మంత్రాలయం శాసనసభ్యులు వై.బాలనాగిరెడ్డి ప్రారంభించనున్నారు. నీటి పైపులైను, గుమ్మిలను బుధవారం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచ్ లు జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల,గ్రామ అనుబంధ కమిటీ నాయకులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల నాయకులు కోరారు.



# పేదలకు వరం సీఎం సహాయ నిధి

## లబ్ధిదారులకు చెక్కు పంపిణీ.. చప్పిడి సోదరులు ..

**టి.సుండుపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
సీఎం సహాయనిధి పేదలకు వరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల తెదేపా అధ్యక్షులు రమేష్ నాయుడు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సుండుపల్లి మండలం తిమ్మసముద్రం గ్రామపంచాయతీకి చెందిన గుండ్లూరి కిషోర్ కుమార్ కి రూ.81,195 చెక్కును అందజేసినట్లు తెలిపారు. అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతోందని అన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి సమస్య వస్తే ఆ కుటుంబమంతా ఎంతగానో ఇబ్బంది పడుతుంది ఆ కుటుంబానికి పెద్దదిక్కుగా సీఎం సహాయనిది నిలుస్తోందని అన్నారు. గుండూరి కిషోర్ కుమార్ కుమార్తె చైత్ర అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడడంతో సొంత డబ్బుతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందడంతో సీఎం సహాయ నిధికి మంజూరు చేసుకోవడంతో వచ్చిన నగదు చెక్కును బాధిత కుటుంబానికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.


సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

# సీఎం రిజిస్ట్రేషన్ యాప్ పరిశీలన

## వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి.

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
శనగలు ,కందులు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే రైతులు సీఎం యాప్‌లో పంట సాగు వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కె తిమ్మాపురం గ్రామంలో ప్రోక్యూర్ మెంట్ కు సంబంధించి సీఎం యాప్ లో శనగలు,కందులు రిజిస్ట్రేషన్ పక్రియను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శనగలు, కందులు పంట వేసిన ప్రతి రైతులు వారి గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రాల్లో పంట నిలువ నమోదు చేసుకొని రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు అమ్ముకోవడానికి రైతులకు అవకాశం ఉంటుంద ని అన్నారు. నమోదు చేసుకున్న అనంతరం సంబంధిత రైతులకు మెసేజ్ వస్తుందని వెంటనే తమ దగ్గర పంట ఎంత నిల్వ ఉందని ఆ యాప్ ద్వారా తెలపాలన్నారు.అలాగే ఏ తేదీన ఎన్ని క్వింటాల్ తీసుకుని రావాలి,అనే సందేశం రైతుల మొబైల్ కు వస్తుంది అన్నారు.కావున రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునే రైతులు సీఎం యాప్ లో తమ వివరాలను నమోదుచేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు సందీప్ కుమార్ మరియు రైతులు పాల్గొ న్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి


ఖాదర్ లింగస్వామి దర్గా వీధిలో రోడ్డును పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు
బసవన్న కట్ట వీధిలో రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

# రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల్లా పరుగులు తీస్తోంది

## కౌతాళం మండల కేంద్రంలో రూ. 70లక్షలతో సీసీ రోడ్లు..

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల్లా పరుగులు తీస్తోందని నాయకులు అన్నారు. కూటమి ప్రభుత్వంలో కౌతాళం మండల కేంద్రంలో రూ. 70లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీ శ్రీ ఖాదర్ లింగస్వామివీది, బసవన్న కట్ట, పింజర్ వీధి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముందు డ్రైనేజ్ కాలువ, తలారి గేరి, టీచర్ కాలనీల్లో సీసీ రోడ్లు వేయిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పారు. మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి సహకారంతో 70 లక్షల రూపాయలతో పట్టణంలో వీధి వీధి తిరిగి ఎక్కడైతే ప్రధానంగా సమస్య ఉందో త్వరగతిన పనులు ప్రారంభించే విధంగా ఆదేశాలు ఇచ్చామన్నారు. తెలియజేశారు. అభివృద్ధి జరిగేది కేవలం కూటమి ప్రభుత్వంలోనే అన్నారు. ఇంతటి అభివృద్ధికి కృషి చేస్తున్న రాఘవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఉలిగయ్యకి స్థానిక గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, కౌతాళం సింగిల్ విండో చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు. లిసీనియర్ నాయకులు సౌద్రి బసవరాజు, కురువ వీరేష్, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నీలి రాజానందు, జనసేన మండల నాయకులు రామాంజినేయులు, ముకన్న, గిరి, రమేష్, గొట్టయ్య, సుభాన్, రేవన్న, బుడుము లింగన్న, నభి సాబ్, గురు, తయన్న, నాగరాజు, శ్రీరామ్, షేక్ మొదలగు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పింజరు వీధిలో ఇదీ పరిస్థితి


వెంకటేశ్వర స్వామి దేవస్థానం పరిసరాలను పరిశీలిస్తున్న నాయకులు, అధికారులు


తలారి గేరిలో చెత్తను పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు


టీచర్ కాలనీకి సరైన సిసి రోడ్డు లేక నిలిచిన నీటిని చూపిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు


తలారి గేరిలో చెత్తను పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు


పరీక్ష సామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయులు

# 60 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

**టి.సుండుపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
60 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ జాన్ తెలిపారు. సోమవారం మండలంలోని జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 60 మందికి పరీక్ష సామాగ్రి అందజేశామన్నారు. ఒక్కొక్క విద్యార్థికి ఒక రైటింగ్ పాడ్స్, రెండు పెన్నులు, అందజేశారు. దాత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నంద్యాల వెంకట సిద్ధయ్య కు అభినందించారు. ప్రభుత్వ బడులు, పేద విద్యార్థుల విద్య అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దు నాయక్, నాగార్జున, విజయ్ కుమార్ నాయక్, శ్రీరాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద రెడ్డి

# సంజీవిని మిత్రను సద్వినియోగం చేసుకోవాలి

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
మండలంలోని ప్రజలు టాటా సంజీవన మిత్రను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. టాటా సంజీవిని బృందం నిపుణులైన వైద్యుల చేత ఆరోగ్య పరిక్షలు నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యానికి సహాయపడతారన్నారు. భారతదేశంలో మొట్టమొదటిగా కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంజీవిని మిత్రులను ప్రవేశపెట్టారన్నారు. ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి ఈ సేవలు అందేలా ప్రణాళికలు రూపొందించారన్నారు. ఆరోగ్య సూచనలు సలహాలను, తప్పనిసరిగా పాటించి చికిత్సలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, ఎస్టీ సెల్ జిల్లా నేత కృష్ణా నాయక్, మాజీ సర్పంచ్ సీతాపతి, నేతలు సలాం సాబ్ ,రఘు, రవి రెడ్డి, పవన్ కుమార్, సుబ్రి, అల్లి శీన, ఆదిల్,మంజునాథ్ మునీంద్ర నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

# జంప్ రోప్ క్రీడల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
రాష్ట్రస్థాయి జంప్ రోప్ క్రీడా పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ అమరావతి తెలిపారు. ఈనెల 22వ తేదీన నెల్లూరు జిల్లా కావలిలో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ ఛాంపియన్షిప్ లో ఆదర్శంగా నిలిచి మూడు బంగారు పథకాలు, 12 వెండి పథకాలు, రెండు కాంస్య పథకాలను సాధించినట్లు తెలిపారు. విద్యార్థనులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ పాల్గొన్నారు.

# బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్న హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

*తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన ఎంఈఓ –2పై చర్యలు తీసుకోవాలి..*
*పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ వినతి పత్రం ..*
*ఇచ్చిన విద్యార్థి సంఘాలు..*

**కౌతాళం (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
కౌతాళం మండలం కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో శివరాత్రి సెలవు దినాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సరఫరా చేసే బియ్యాన్ని పేద విద్యార్థుల కడుపు కొట్టి బ్లాక్ మార్కెట్లో అమ్మిన హెచ్ఎంను సస్పెండ్ చేయాలని కర్నూలు కలెక్టర కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్‌కు విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ ఉదయ్ రఘు, శేఖర్ ఆఫ్రిది ఖాజా మాట్లాడుతూ కౌతాళంలో మండల కేంద్రంలో జడ్పీ స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో సరఫరా చేసే బియ్యాన్ని పేద విద్యార్థుల కడుపు కొట్టి బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్న హెచ్ఎం ను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు . ప్రభుత్వం పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన చిన్న బియ్యాన్ని సైతం శివరాత్రి సెలవు దినాలలో బియ్యాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకున్న హెచ్ఎంను సస్పెండ్ చేయాలని, అలాగే హెచ్ఎంకు వత్తాసు పలికి అనుకూలంగా ఉన్నత విద్యాశాఖ అధికారులకు తప్పుడు రిపోర్ట్ ఇచ్చినా ఎంఈఓ –2 కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు విద్యార్థులు తక్కువ సంఖ్యలో అన్నం తిన్న ఎక్కువగా హాజరు వేసి అటు ప్రభుత్వాన్ని ఇటు విద్యార్థులను మోసం చేసిన అవినీతి హెచ్ఎం ను సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు


పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ వినతి పత్రం అందిస్తున్న నేతలు



## ఆత్మీయ విందులో నవ్వుల పసందు

### శ్రీకాకుళం, విజయనగరం పార్లమెంటు ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం

**మంగళగిరి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
నారా లోకేష్ ఏర్పాటుచేసిన ఆత్మీయ కలయిక..అపూర్వ వేదికగా మార్చారు శ్రీకాకుళం, విజయనగరం పార్లమెంటు సెగ్మెంట్ల ప్రజాప్రతినిధులు, వారి కుటుంబసభ్యులు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సోమవారం ఇచ్చిన విందు నవ్వుల విందుగా అతిథులందరికీ ఆనందాన్ని పంచింది. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ..కుటుంబసభ్యులను పరస్పరం పరిచయం చేసుకున్నారు. క్షణాల్లోనే అందరూ ఆత్మీయుల్లా మారిపోయి నవ్వుతూ..నవ్విస్తూ అపురూప క్షణాలను ఆస్వాదించారు. ఒక్కరి ఫోనూ రింగ్ కాలేదు. విందు సమావేశం ముగిసేంతవరకూ ఎవ్వరూ బయటకు కదలలేదు. ప్రేమలు, పెళ్లిళ్లు, పిల్లల బాగోగులు, ప్రాంత ప్రత్యేకతలు చర్చించుకున్నారు. శ్రీకాకుళం వెటకారం, విజయనగరం చతురతతో సంభాషణలు రక్తి కట్టాయి. మంత్రి నారా లోకేష్ ఈ విందు సమావేశంలో తన నియోజకవర్గం మంగళగిరి చేనేత ప్రమోషన్ కు శ్రీకాకుళం ప్రజాప్రతినిధులు పొందూరు ఖాదీతో కౌంటరిచ్చారు. మహాత్మాగాంధీ మెచ్చిన పొందూరు ఖాదీ పంచెలు బహుకరించారు. ప్రజాప్రతినిధులు తనకు ఇచ్చిన వినతుల తాజా నివేదికలను వారికి లోకేష్ అందించారు. నేతల కుటుంబసభ్యులకు మంగళగిరి పట్టుచీరలు లోకేష్ బహుకరించారు.

ఈ ఆత్మీయ విందు సమావేశానికి శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర మంత్రి కింజరాపు రామమోహన నాయుడు, ఎమ్మెల్యేలు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి), బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం), గౌతు శిరీష (పలాస), మామిడి గోవిందరావు (పాతపట్నం), గొండు శంకర్ (శ్రీకాకుళం), కూన రవికుమార్ (ఆమదాలవలస), బగ్గు రమణమూర్తి (నరసన్నపేట), విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రి కొండపల్లి సాయి శ్రీనివాస్ (గజపతినగరం), కోండ్రు మురళీ మోహన్ (రాజాం), బొబ్బిలి ఆర్ఎస్వీకేకే రంగారావు (బేబీనాయన- బొబ్బిలి), కిమిడి కళా వెంకటరావు (చీపురుపల్లి), పి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు (విజయనగరం) లోకం మాధవి (నెల్లిమర్ల - జనసేన), నడికుదిటి ఈశ్వరరావు (ఎచ్చెర్ల - బీజేపీ) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.



## బిసిల అభ్యున్నతికి ఐలాపురం వెంకయ్య సేవలు చిరస్మరణీయం

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
ఇటీవల మృతి చెందిన ప్రముఖ బీసీ నాయకుడు, వ్యాపారవేత్త, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య (96) కుటుంబ సభ్యుల్ని ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం పరామర్శించారు. దుర్గా అగ్రహారంలోని ఆయన నివాసానికి వెళ్లి ఆయన కుమారులు ఐలాపురం రాజ, ఐలాపురం అరుణ్ కుమార్ లతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియపర్చి,ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్బంగా వ్యాపారవేత్తగా హోటల్ రంగంలో, బీసీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీగా ఆయన చేసిన సేవలను ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.



ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు జయంతి

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
టిడిపి సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి కార్యక్రమం సోమవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ , ఏపీ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ లతో పాటు టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన తెలుగు తేజం ఎర్రన్నాయుడు అందరి వాడంటూ దివంగత టిడిపి నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలను కొనియాడారు. రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన కొద్దిమందిలో ఎర్రన్నాయుడు ఒకరని పేర్కొన్నారు.. సుదీర్ఘ కాలంపాటు శ్రీకాకుళం ఎంపీగా పదవీ బాధ్యతలు చేపట్టి...కేంద్ర మంత్రిగా వ్యవహరించారని , మూడు దశాబ్దాల పాటు గెలుపోటములతో సంబంధం లేకుండా రాజకీయాల్లో రాణించారని గుర్తుచేశారు. రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలుగుదేశంలోనే వుండి ప్రజా సేవలోనే గడిపిన ఎర్రన్నాయుడు స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. నిత్య కృషీవలుడిగా పేరుపొందిన ఎర్రన్నాయుడ్ని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదిగాని గురునాథం, యెర్నేని వేదవ్యాస్, పామర్తి కిషోర్ బాబు , జి.వి.నరసింహారావు, అబీద్ హుస్సేన్, కామా వెంకట నరసింహారావు, టిడిపి మహిళ నాయకులు సయ్యద్ గౌసియా, నాగరత్నంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# శివకేశవులు కొలువైన క్షేత్రం

### జనమేజయుడు నిర్మించిన ఆలయం. నేటి నుండి యాడికి శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామివారి బ్రహ్మోత్సవాలు..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
యాడికి మండల కేంద్రంలో పురాతన ఆలయం శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఈనెల 24 నుండి మార్చి 6వ తేదీ వరకు జరగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా స్వామివారి కళ్యాణం. రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు.

శివాయ విష్ణురూపాయ
శివ రూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుః
విష్ణోశ్చ హృదయం శివ

అంటే శివ కేశవులకు ఎలాంటి బేదం లేదని భావం. ఇలాంటి భావానికి యాడికిలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ఒకే పీఠంపై వెలసిన శివ కేశవుల ప్రతిరూపం నిదర్శనం. ఇలాంటి మరెన్నో విశిష్టతల సమాహారమే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం. ప్రతి ఏడాది పాల్గుణ మాసంలో అష్టమి నుండి ప్రారంభమై 11 రోజుల పాటు సాగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు విశేష సంఖ్యలో తరలివస్తారు. ఈ నెల 24 నుండి ప్రారంభమయ్యే మార్చి 6 వరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి విశిష్టతపై ఈనాటి తెలుగోడు దినపత్రిక ప్రత్యేక కథనం.


తూర్పు ముఖంగా వెలసిన ఆంజనేయ స్వామి

ఒకే పీఠంపై వెలసిన శివ కేశవులు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించారని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఇక్కడ చెన్నకేశవస్వామి కుడి అభయహస్తం కింద లింగాకృతిలో శివుడు స్వయంభువుగా కొలువై వుండడం గొప్ప విశేషం. విష్ణురూపంలో వున్న చెన్నకేశవుని కుడి చేతిలో శంఖువు (పాంచజన్యం), ఎడవ చేతిలో చక్రం వుండడం మరో విశేషం, కురక్షేత్ర సంగ్రామ సమయంలో స్వామివారు కుడి చేతితో పాంచజన్యం పూరించడానికి సూచికగా జనమేజయుడు ఇలా ప్రతిష్ఠించాడని ప్రతీతి. ఇలాంటి విశిష్టలు ఈ దేవాలయానికి విశేష ప్రాచుర్యం కల్పించాయి. ఇవి ప్రత్యేకతలు చెన్నకేశవస్వామి ఆలయంలో వున్న మూడు ఉపాలయాల్లో ఆంజనేయస్వామి ఆలయం ఒకటి, ఇక్కడ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఉత్తరాభిముఖంగా ప్రతిష్ఠించారు.


శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి

సీతాపహరణ తరువాత ఆమె జాడ కొనుగొన్న ఆంజనేయుడు ఆ సమాచారాన్ని అందించేందుకు శ్రీరామచంద్రున్ని వెతుక్కుంటూ ఉత్తర దిక్కుకు ప్రయాణించిన సందర్భంలో ఇక్కడ మారుతి రూపాన్ని ప్రతిష్ఠించారని ప్రతీతి. గర్భగుడిలో శివ, కేశవుల సన్నిధిలో నిత్యం వెలిగే జ్యోతిని గర్భగుడి బయట ప్రతిష్టించిన గరుత్మంతుడు ద్వారం మూసివేసినా నిత్యం వీక్షించేలా ప్రధానాలయం ద్వారా తలుపులు రంధ్రంతో నిర్మించడం భక్తులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గర్భగుడిలో వున్న శివకేశవులు 6.5 అడుగుల ఎత్తులోను, ప్రధాన ద్వార రంధ్రం మూడు అడుగుల ఎత్తులోను బయట వున్న గరుత్మంతుడు. ఒకటిన్నర అడుగుల ఎత్తులోను ఉన్నా గర్భగుడిలోని


శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి మూల విరాట్

దీపకాంతి గరుత్మంతునికి స్పష్టంగా కనిపించడం సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. చోళరాజుల కాలంలో తిరుమలాంబ ఆలయ గోపురాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణదేవరాయలు హంపి నుండి తిరుమలకు వెళ్లే సందర్భంలో ఒక్కప్పుడు వేడుకాపురంగా పిలిచే నేటి యాడికిలో సేద తిరుతూ ఉత్సవాలు నిర్వహించే వారిని స్వామివారికి నేడు కుంటగా పిలిచే చోట తెప్పోత్సవం నిర్వహించే వారని, నాటి వేడుకాపురమే నేటి యాడికిగా రూపాంతరం చెందిందని ఇక్కడి పెద్దలు చెబుతున్నారు.. 1980లో ఈ దేవాలయం కట్టడాన్ని పురావస్తు శాఖ ప్రాచీనస్మారక చిహ్నంగా గుర్తించింది.

**నేటి నుండి బ్రహ్మోత్సవాలు ..**
శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 24 వ తేదీ మంగళవారం నుండి ప్రారంభమై మార్చి 6 వ తేదీ శుక్రవారం వరకు నిర్వహించనున్నారు. 24 న అంకురార్పణ, కలశస్థాపనతో ప్రారంభం కానున్నాయి. 25న ధ్వజారోహణం స్వామివారిని పెళ్లి కుమారుడు చేసే రోజు. రాత్రి పుష్పవిమానోత్సవం, 26 న సింహవాహనం, 27న శేషవాహనం, 28 న శ్రీ ఆంజనేయ వాహనం , మార్చి 1న గరుడోత్సవం, 2న గజేంద్రవాహనం, 3 న స్వామివారి కళ్యాణోత్సవం, రథోత్సవం, 4న అశ్వవాహనం పారువేట , 5 న హంసవాహనం. వసంతోత్సవం, 6న శయనోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ ప్రధాన అర్చులు హరికృష్ణశర్మ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా గ్రామీణ క్రీడాపోటీలు, పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.


యాడికి లోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం


బ్రహ్మరథం

# త్వరలో కుట్టు మిషన్ల పంపిణీ

### బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్‌పై చర్చలో మంత్రి సవిత..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు త్వరలో కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని, బడ్జెట్ లో సింహభాగం నిధులు వారికే కేటాయించారని తెలిపారు. 20 నెలల కూటమి ప్రభుత్వ పాలన బీసీల అభ్యున్నతికి ఇచ్చిన హామీలతో ఇవ్వని హామీలను సైతం అమలు చేశామన్నారు. నేతన్న భరోసా పథకం కింద రూ.250 కోట్లు వెచ్చించనున్నామన్నారు. 2026-27 బడ్జెట్ కు సంబంధించి అసెంబ్లీలో బీసీ సంక్షేమ శాఖ బడ్జెట్ పై చర్చ సందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ బీసీలకు ప్రాధాన్యమిచ్చి...వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అని కొనియాడారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు...బీసీలకు రెండు కళ్లవంటి వారన్నారు. .3.32 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ లో వెనుబడిన తరగతులకు రూ.51,020.56 కేటాయించారని వెల్లడించారు. నూతన బడ్జెట్ లో సింహాభాగం నిధులు బీసీలకే కేటాయించారన్నారు. 20 నెలల కూటమి ప్రభుత్వ పాలన బీసీల అభ్యున్నతికి ఇచ్చిన హామీలతో ఇవ్వని హామీలను సైతం అమలు చేశామన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేశామని, గీత కులాలకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశామని తెలిపారు. నాయీబ్రాహ్మణ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరాను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచామన్నారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు, దేవాలయ సేవల్లో ఉన్న నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచామని తెలిపారు.

ప్రతి ఇంటి నుంచి ఒకరు వ్యాపారవేత్తగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు త్వరలో కుట్టు మిషన్లు అందజేయనున్నామన్నారు. రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 అమలు చేయనున్నామని, ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మగ్గం నేసే చేనేతలకు 200 యూనిట్ల వరకు, మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నామని మంత్రి సవిత తెలిపారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు పంపించామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం రూపకల్పనకు తుది రూపు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఇటీవలే రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ ను నియమించామన్నారు. ఈ కమిషన్ కు నివేదిక అందజేయడానికి 45 రోజుల గడువు విధించామని మంత్రి సవిత తెలిపారు.

అన్ని గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల రక్షణ మరియు సౌకర్యార్థం సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లతో పాటు గురుకుల పాఠశాలల్లో కూడా పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించుట కొరకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. 6 ఎంజేపీ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. 20 ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాల నిర్మాణానికి సాస్కి పథకం కింద రూ.500 కోట్లు మంజూరు చేయనున్నామన్నారు. సింహాచలం మరియు టేకులోడు ఎంజేపీ స్కూల్ లో ××/ చీజుజు ప్రత్యేక కోచింగ్ కేంద్రాల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రూ.22 కోట్లు వెచ్చించి గురుకులాలకు, వసతి గృహాలకు అవసరమైన వంట పాత్రలు సరఫరా చేశామన్నారు. అన్ని వసతి గృహాల్లోనూ యూపీఎస్ లు, అన్ని వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బాలికల వసతి గృహాల్లో రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం మరియు సౌకర్యం కొరకు అన్ని వసతి గృహాల్లోనూ మస్కిటో ప్రూఫింగ్ ఏర్పాటు చేశామన్నారు.

నూతన బడ్జెట్‌లో ఎన్టిఆర్ భరోసా పథకం కింద 30 లక్షల మంది బీసీలకు రూ. 11,913.21 కోట్లు కేటాయించామని మంత్రి సవిత తెలిపారు. తల్లికి వందనం పథకం కింద తల్లి ఖాతాకు ఒక్కో పిల్లవానికి రూ. 15,000 చొప్పున అందించేందుకు రూ. 4,097.63 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దీపం--2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ. 1,383.62 కోట్లు కేటాయించామన్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు ఉచిత విద్యుత్‌కు రూ.50 కోట్లు, నేతన్నలకు విద్యుత్ సబ్సిడీకి రూ. 150 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద ఆర్థిక సహాయానికి రూ. 250.42 కోట్లు, నేతన్నలకు ముడి సరకుల కొనుగోలు, మగ్గాల మరమ్మతుల సహాయానికి రూ. 226.11 కోట్లు, నేతన్న భరోసా పథకం కోసం రూ.250 కోట్లు కేటాయించామని మంత్రిసవిత తెలిపారు.


అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి సవిత

# సోషల్ మీడియాపై అసెంబ్లీలో చర్చ

### ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలిస్తున్నాం .. 20 నెలల్లో 1384 కేసులు నమోదు.. హోం మంత్రి అనిత..


**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 23 :**
సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల నియంత్రణపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాల కట్టడికి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటివరకు ఉపసంఘం రెండుసార్లు సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న చర్యలను సమీక్షించినట్లు చెప్పారు. మన రాష్ట్రంలో ఎలాంటి చర్యలు తీసుకుంటే సమర్థవంతంగా ఉంటాయన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. విద్వేషపూరిత, అసభ్య పోస్టుల నియంత్రణకు



కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సోషల్ మీడియా పోస్టులపై 1,384 కేసులు నమోదు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో 1,067 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. తప్పుడు ప్రచారాల కట్టడికి కొత్త చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వినియోగించకుండా చట్టం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు హోంమంత్రి తెలిపారు.

# పెళ్లికోసం ఉదయ్‌పూర్‌కు విజయ్

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగనుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయపూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహానికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు. మీరు ప్రేమగా పెట్టిన పేరు 'విరోష్'. మీ అందరి ఆశీర్వాదాలతో జంటగా మీ ముందుకు వస్తున్నాం. 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్" అంటూ ఎమోషనల్‌గా రాసుకొచ్చారు. ఉదయపూర్‌లో పెళ్లి అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఓ లగ్జరీ హోటల్‌లో వేడుకకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సమాచారం. లఅభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ కలల కపుల్ పెళ్లి వేడుక సోషల్ మీడియాలో మరింత సందడి చేయనుంది.



# ఓజి దర్శకుడితో నాని బ్లడీ రోమియో


'ఓజీ' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో నాని ఓ స్టైలిష్ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. ఈ చిత్రానికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీ, సుజీత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమని సమాచారం. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో భారీ ఎ÷-జగ్జైట్మెంట్ నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బాలీవుడ్ సెన్సేషన్ తృప్తి డిమ్రి పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా- ప్రభాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న స్పిరిట్‌లో నటిస్తోంది. ఒకవేళ 'బ్లడీ రోమియో'లో కూడా ఆమె ఓకే అయితే, ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా అవుతుంది. 'యానిమల్ ' చిత్రంతో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత క్రేజ్ రావడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు. ఒకవైపు రా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్, మరోవైపు స్టైలిష్ యాక్షన్ డ్రామా ఇలా రెండు విభిన్న జానర్లలో నాని తన నటనా పరిధిని విస్తరించుకుంటున్నాడు. కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చే హీరోగా పేరు తెచ్చుకున్న నాని, ఈ రెండు సినిమాలతో మరోసారి తన రేంజ్‌ను నిరూపించు కునేందుకు సిద్ధమవుతున్నాడు.



# త్రివిక్రమ్ - వెంకి కాంబోలో ఎకె 47

టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షూటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్‌కు వెళ్లనుందట.

10 రోజులపాటు దుబాయ్‌లో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబాయ్‌లో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోందగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం.ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్-వెంకీ ఇప్పుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి.ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.








# ది ప్యారడైజ్ నుంచి ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

# ఆరా ఆఫ్ ఉస్తాద్ రెండో పాట విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి దర్శకుడు హరీష్ శంకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుపుకుంటుంది. ఇందులో భాగంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.పవన్ కళ్యాణ్ రెండు దశాబ్దాలుగా మెడపై చెయ్యి వేసుకునే మేనరిజాన్ని గుర్తు చేస్తూ, దానికి మాటల రూపం ఇవ్వాలనే ఆలోచనతోనే 'నేను మెడ ముట్టుకుంటే తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ వచ్చిందన్నారు. ఈ హుక్ లైన్ చెప్పగానే డీఎస్పీ ఉత్సాహంగా స్పందించారని తెలిపారు. మాస్ హుక్ లైన్‌లో కూడా ఫిలాసఫీ చెప్పొచ్చని దేవిశ్రీ ప్రసాద్ తనకు కాంప్లిమెంట్ ఇచ్చారని చెప్పారు. ఈ పాటను రచయిత చంద్రబోస్ కేవలం రెండు రోజుల్లో ఎనిమిది గంటల్లో రాశారని వెల్లడించారు. ఇది కేవలం అభిమానంతో రాసిన పాట కాదు. పవన్ కళ్యాణ్ లైఫ్ స్టైల్, ఆయన జర్నీపై అవగాహనతో వచ్చిన పాట. ఆయన వ్యక్తిత్వం, కష్టపడే స్వభావం ఈ పాటలో ప్రతి లైన్‌లో కనిపిస్తుంది. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయనకు విజయాలు రాత్రికి రాత్రే రాలేదు. ఆ ప్రయాణం మొత్తం ఈ పాటలో వినిపిస్తుంది' అని హరీష్ శంకర్ అన్నారు. అభిమానులు పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం చేస్తారని, కానీ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటతో పాటాభిషేకం చేశారని, చంద్రబోస్ తన సిరాతో సిరాభిషేకం చేశారని ఆయన పేర్కొన్నారు. అయితే పవన్ కళ్యాణ్ డబ్బుకి ఏమాత్రం లొంగని వ్యక్తి అని హరీష్ శంకర్ స్పష్టం చేశారు. 'గబ్బర్ సింగ్' తర్వాత అనేక మంది నిర్మాతలు, కార్పొరేట్ సంస్థలు సినిమాలు, యాడ్స్ కోసం సంప్రదించారని తెలిపారు. 2012లోనే పాన్ ఇండియా అనే పదం లేకపోయినా, ఒక యాడ్ కోసం షారుఖ్ ఖాన్ తీసుకునేంత రెమ్యూనరేషన్‌ను పవన్ కళ్యాణ్‌కు ఆఫర్ చేశారని చెప్పారు. అయితే ఆరోగ్యానికి హానికరమైన లేదా చిన్నపిల్లలకు మంచిది కాని ఉత్పత్తులకు ప్రచారం చేయడం ఇష్టం లేక ఆయన కొన్ని కోట్ల రూపాయల యాడ్స్‌ను తిరస్కరించారని వెల్లడించారు. ఇక సినిమాలో యాక్షన్, డ్రెస్సింగ్ స్టైల్, హెయిర్ స్టైల్, సాంగ్స్, డాన్స్, డైలాగ్స్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ ఉంటాయి. 2 గంటల 35 నిమిషాల సినిమాలో దాదాపు 2 గంటలు పవన్ కళ్యాణ్‌ను తృప్తిగా చూస్తారు' అని హరీష్ శంకర్ నమ్మకం వ్యక్తం చేశారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.